# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 48 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మే ఆదివారం | 18-5-2025 | వెల : .రూ. 5.00




## త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

- మెట్రో ఛార్జీల పెంపును పరిశీలిస్తాం
- హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్షించిన మంత్రి పొన్నం

హైదరాబాద్ మే 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్

తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లుగా వారు చెబుతున్నారు.. దానిపై ప్రభుత్వం సమీక్ష చేస్తుంది.. హైదరాబాద్ ఇంఛార్జ్

-మిగతా 2 లో




## మహిళలే దేశానికి ఆదర్శం



అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం

- దేశాన్ని గెలిపించే శక్తి మహిళలకు ఉంది
- కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం
- వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమంలో సీఎం రేవంత్

హైదరాబాద్, మే 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )

మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్సీ

-మిగతా 2 లో




## భారత్ దాడులతో తీవ్రంగానే నష్టపోయాం


- ఎట్టకేలకు అంగీకరించిన పాక్

ఇస్లామాబాద్,మే 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )

భారత్ దాడులపై పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇన్ని రోజులు బుకాయించిన పాక్.. భారత్ దాడులు చేసిందని ఒప్పుకుంది. శుక్రవారం ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాక్ ప్రధాని షరీఫ్ ప్రసంగిస్తూ.. నూర్ ఖాన్‌తోపాటు- పలు వైమానిక స్థావరాలపై భారత్ దాడులు జరిపిందని అంగీకరించారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారత్ ఖచ్చితమైన దాడులు జరిపినట్లు


-మిగతా 2 లో



## హైదరాబాద్ లో భారీగా చెరువుల కబ్జా

పట్టించుకోని హైడ్రా



386 ఎకరాల చెరువులు కబ్జా

- వాటి మధ్యలోనే ఎత్తైన భారీ నిర్మాణాలు
- టీజీఆర్ఏసీ నివేదికలో కీలక అంశాలు వెల్లడి

"నీలగిరి ఎక్స్ ప్రెస్" ప్రత్యేక కథనం

హైదరాబాద్,మే 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)

రాజధానిలో చెరువులు ఆక్రమించి ఆకాశ హర్మ్యాలను నిర్మిస్తున్నారు. ఇలా మొత్తం 171 చెరువులు పాక్షికంగానో, పూర్తిగానో కబ్జాదారుల పరం అయ్యాయి. వీటి విస్తీర్ణం చూస్తే ఏకంగా 386.71 ఎకరాలు కావడం విశేషం. ఈ విషయాన్ని స్వయంగా తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్ (టీజీఆర్ఏసీ) తన నివేదికలో స్పష్టంగా చెప్పింది. రాజధాని ప్రాంతం ఓఆర్ఆర్ పరిధిలో చెరువుల పరిస్థితిపై

-మిగతా 2 లో

## నీలగిరి ఎక్స్ ప్రెస్ కథనానికి కదిలిన రాష్ట్ర ప్రభుత్వం



నీలగిరి ఎక్స్‌ప్రెస్

www.neelagiriexpress.in

15 May 2025 - Page 1


హైదరాబాద్ లో జోరుగా నకిలీ మినరల్ వాటర్ దందా..

- రోజురోజుకు పెరిగిపోతున్న నకిలీ వాటర్ బాటిళ్ల విక్రయాలు
- విచిత్రమైన బ్రాండ్లు, నచ్చిన రేట్లు
- పీహెచ్, టీడీఎస్ లేని నీళ్లు నింపి విక్రయం
- బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల లో రెచ్చిపోతున్న వ్యాపారులు
- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- బ్రాడ్ పేరుకు ఏమాత్రం తగ్గకుండా నకిలీ బాటిల్స్
- బాటిళ్ల తయారీ తేదీ , బ్యాచ్ నెంబర్లు లేకుండా విక్రయం..
- అధికారుల తనిఖీలు శూన్యం
- "నీలగిరి ఎక్స్ ప్రెస్" దినపత్రిక స్టింగ్ ఆపరేషన్ లో సంచలన నిజాలు..

హైదరాబాద్,మే 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)

వేసవిలో దాహం వేయగానే నీటి సీసాలను కొనుక్కుంటాం. ఆ సమయంలో అవి మంచివా, కాదా అని ఆలోచించే వారు తక్కువే. ప్రధానంగా ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు రద్దీ ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఏర్పడుతుంది. ఇదే అదనుగా బ్రాండ్ లేని, స్థానికంగా తయారీ చేసే నీటి సీసాలను అంటకట్టేందుకు వ్యాపారులు -మిగతా 8 లో





*Yesterday, we complained to the state government that they are selling low qualit, water bottles all over Telangana, stealing money from people and playing with their health. *

*Here the state government has responded to it, informed that we have sent your complaint to the concerned departments to take action. *

Rate this translation

The Role of General Administration Department is to forward your grievance to the concerned Department. Hence your grievance is forwarded to the Consumer Affairs Food & Civil Supplies Department, Telangana Secretariat, Hyderabad for taking necessary action.

హైదరాబాద్ మే 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ వాటర్ బాటిల్స్ దందా సాగుతోంది అంటూ నీలగిరి ఎక్స్ ప్రెస్ దినపత్రిక ఓ కథనం ప్రచురించింది దానిపై స్పందించిన రాష్ట్ర ఆహార భద్రతా విభాగం అధికారులు నకిలీ వాటర్ బాటిల్స్ విక్రయిస్తున్న షాపులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల అధికారులకు అదేశాలు జారీ చేశారు.

## ఓడీ, జీడీలతో హోంగార్డుల్లో భయాందోళన

- అదర్ డిపార్ట్‌మెంట్స్ హోంగార్డులకు వేధింపులు
- మూతబడే సంస్థల్లోనే విధులు నిర్వర్తించాలని హుకుం
- జనరల్ డ్యూటీ చేయడానికి వీల్లేదని ఆదేశాలు
- 'ఆర్డర్ టు సర్వ్' కింద దూరప్రాంతాలకు బదిలీ





హైదరాబాద్,మే 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )

జనరల్ డ్యూటీ (జీడీ), అదర్ డిపార్ట్‌మెంట్స్ (ఓడీ) డ్యూటీల పేరుతో హోంగార్డులను ఉన్నతాధికారులు తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. రాష్ట్రంలో పనిచేస్తున్న హోంగార్డులు ఓడీ, జీడీ విభాగాలుగా నియమించబడ్డారు. వారి సేవలను అధికారులు తమ జిల్లాల పరిధిలో అవసరాలను బట్టి వినియోగించుకుంటున్నారు. దీంతో 20-30 ఏండ్లుగా ఆర్టీసీ, ఎఫ్‌సీఐ, సీడబ్ల్యూసీ, ట్రాన్స్‌కో, రైల్వేస్, ఎండోమెంట్, ఇరిగేషన్, మున్సిపాలిటీల్లాంటి పలు ఇతర డిపార్ట్‌మెంట్లలో పనిచేస్తున్న నిర్వహిస్తున్న హోంగార్డులు ఆ విభాగాల్లోనే విధులు నిర్వర్తించాలని ఇటీవల కొత్తగా ఆదేశించినట్టు తెలుస్తున్నది. అయితే, కొన్ని జిల్లాల్లో ఇప్పటికే ఓడీలు మూతపడ్డాయి. భవిష్యత్తులో సంస్థలు మనికొన్ని జిల్లాల్లో కూడా ఓడీలు మూతపడే అవకాశం ఉన్నదని హోంగార్డులు

-మిగతా 2 లో

## ఢిల్లీలో ఈదురుగాలులతో భారీ వర్షం

- అనేక ప్రాంతాల్లో కూలిన చెట్లు
- గోడకూలి ముగ్గురు కూలీలు మృతి



న్యూఢిల్లీ, మే 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్

ఢిల్లీలో శనివారం బలమైన గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. నగర వాసులు వేడి నుంచి కొంత ఉపశమనం పొందారు. అయితే.. వర్షం, బలమైన గాలుల కారణంగా నష్టం జరిగింది. అనేక ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. నబీ రీం ప్రాంతంలోని అర్కాన్షా రోడ్డు

-మిగతా 2 లో

# త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

(మొదటి తరువాయి)

మంత్రిగా తాను కూడా ఛార్జీలు తగ్గించమని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని వెల్లడించారు. నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జీహెచ్ఎంసీ సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించాం అని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాను.. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం.. ఇక, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేస్తాం.. స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం.. అలాగే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఇప్పటి వరకు ఇంటిని ఆక్యూపై చేసుకొని వారి విషయంలో ఏం చేయాలనే అంశంలో ఆలోచిస్తున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో కొత్త టెక్నాలజీ అనుసంధానం చేస్తూ కోటి రేషన్ కార్డులన్నింటిని ఎటిఎం తరహా స్మార్ట్(చిప్) కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పం మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రేషన్ పక్రియను మరింత సులభతరం చేసే చర్యల్లో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై గత కొన్ని నెలలుగా ఎంతో కసరత్తు చేసింది. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పలు రాష్ట్రాల్లో అమలు అవుతున్న తీరుతెన్నులను పరిశీలించింది. దాంతో వాటి కన్నా తెలంగాణ రాష్ట్రంలోనే మెరుగైన పరిస్థితులు ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చారు. దాంతో పటిష్టమైన నిబంధనలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పక్రియకు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల తయారీ ఏజెన్సీల ఖరారుకు ప్రభుత్వం -టెండర్లను పిలిచింది. పౌరసరఫరాల శాఖ ఇచ్చిన టెండర్ లో స్మార్ట్ కార్డు క్వాలిటీ నిబంధనలు నిర్దేశిరచారు. అంతే కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణకు వీలుగా -టె-ండర్‌లో పాల్గొనే సంస్థలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన కార్యాలయం లేదా బ్రాంచ్ ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం విధించింది. గతంలో అనుభవాలను దృష్టిలో పెట్టు-కుని ఏదైన న్యాయపరమైన వివాదాలకు తలెత్తినప్పుడు సదరు ఏజెన్సీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పష్టంగా ఆ నిబంధనను పెట్టింది. రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డులు 90.42 లక్షలు ఉన్నాయి. వీటి ద్వారా 285.98 లక్షల మంది లబ్ధిపొందుతున్నారు. ఇంకా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండడంతో పేదలు కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజా పాలన కార్యక్రమంలో, మీ సేవ కేంద్రాల వద్ద కొత్త రేషన్ కార్డుల కోసం ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు అందుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15లక్షల మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదలు ధరఖాస్తులు చేసుకున్నారు. వారంతా ప్రజాపాలన గ్రామసభలలో, మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో 19,34,464 ధరఖాస్తులు అందాయి. వాటిలో 1,97.450 ధరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇంకా 17,37,014 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి. రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాల్లో 12,56,719 ధరఖాస్తులు రేషన్ కార్డుల కోసం వచ్చాయి. వాటిల్లో 7,71,053 ధరఖాస్తులను పరిశీలించారు. ఇంకా 4,85,666 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి.

# హైదరాబాద్ లో భారీగా చెరువుల కబ్జా పట్టించుకోని హైడ్రా

(మొదటి తరువాయి)

టీజీఆర్‌ఏసీ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో ప్రతి చెరువుకు సంబంధించి అక్కడి ఆక్రమణలను గూగుల్ చిత్రాలతో నివేదిక రూపొందించింది. ప్రస్తుతం హైడ్రా ఏ మేరకు వీటిని కాపాడుతుందనేది ప్రశ్నార్థకంగా మారింది. హైడ్రా కనీసం ఇంతవరకూ నోటీసులు కూడా జారీ చేయలేదు. ఈ చెరువుల్లో చేపట్టిన నిర్మాణాల విలువ సుమారు రూ.27 వేల కోట్ల పైమాటే అని అంచనా వేస్తున్నారు.

**- టీజీఆర్‌ఏసీ నివేదికలోని అంశాలు**

రాష్ట్ర విభజనకు ముందు నగరంలో 920 చెరువులు ఉండగా, వీటిలో 225 పూర్తిగా, 196 పాక్షికంగా ఆక్రమణకు గురైనట్లు అధికారులు నివేదించారు. తర్వాత కాలంలో 44 చెరువులు పూర్తిగా, 127 పాక్షికంగా మొత్తం 171 చెరువులు కనుమరుగు అయ్యాయని అధికారులు నివేదికలో పేర్కొన్నారు. వాటిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినట్లు స్పష్టంగా చెప్పారు. మియాపూర్ రామచంద్రాపురం కుంట సమీపంలో రూ.1,005 కోట్ల వ్యయంతో చెరువు భూముల్లోనే నిర్మాణాలు ప్రారంభించారు. గండిపేట మండలం పుప్పాలగూడలో నగరంలోనే అత్యంత ఎత్తైన నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇక్కడ రూ.1,050 కోట్ల అంచనాతో చేపట్టిన 59 అంతస్తుల నిర్మాణాలు ఎఫ్టీఎల్ పరిధిలోనే ఉన్నాయి. మూసాపేట సమీపంలో 28 అంతస్తుల భారీ నిర్మాణాలు, నెక్నాంపూర్ చెంత అల్కాపూర్ టౌన్షిప్లో 11 అంతస్తుల నిర్మాణాలు, బండ్లగూడ జాగీర్లో రెండు టవర్లను చెరువుల భూములను ఆక్రమించే నిర్మాణాలు చేపట్టారు. పుప్పాలగూడలో 52 అంతస్తులతో నిర్మిస్తున్న అపార్టుమెంట్లు చెరువు ఆక్రమణలోనివేనని అధికారులు నివేదికలో చెప్పారు. గోపన్నపల్లి-నల్లగండ్ల మార్గంలో 17 అంతస్తులతో నిర్మిస్తున్న ఆకాశహర్మ్యాలు, హైటెక్ సిటీ సమీపంలో 25 అంతస్తులు ఉండే 18 టవర్లు, పుప్పాలగూడలో ఓ భారీ వాణిజ్య భవనం, గచ్చిబౌలిలో ఓ ఐటీ కమర్షియల్ పార్కును ఎఫ్టీఎల్ పరిధిలోనే నిర్మిస్తున్నారు. ఇప్పటికే కొన్ని పూర్తి అయ్యాయి. వాణిజ్య భవనం విషయమై కొంతమంది సుప్రీంకోర్టుకు వెళ్లారు. మూసాపేట సమీపంలో 28 అంతస్తుల భారీ నిర్మాణాలు, నెక్నాంపూర్ చెంత అల్కాపూర్ టౌన్‌షిప్‌లో 11 అంతస్తుల నిర్మాణాలు, బండ్లగూడ జాగీర్‌లో రెండు టవర్లను చెరువుల భూములను ఆక్రమించి చేపట్టారు.



పుప్పాలగూడ చెరువు కబ్జాకు గురైన దృశ్యం

**- ఫైనాన్షియల్ డిస్ట్రిక్టో మరొక నిర్మాణం**

ఈ ప్రాజెక్టుల విషయం టీజీఆర్‌ఏసీ నివేదించినా ఇంతవరకూ హైడ్రా నోటీసులు సైతం జారీ చేయలేదు. వీటికి అన్ని రకాల అనుమతులు ఎలా వచ్చాయనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

**- నీటి వనరుల్లో భారీ ప్రాజెక్టులు నిర్మాణం**

నీటి వనరులను ఆక్రమించి అనేక భారీ ప్రాజెక్టులు నిర్మిస్తున్నట్లు, ప్రస్తుతం నిర్మాణమై ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వాటిలో నివాసిత ప్రాంతాలు, వాణిజ్య కట్టడాలు, హైరైజ్ ప్రాజెక్టులు ఉన్నాయి. ఇవన్నీ పూర్తిగానో, పాక్షికంగానో నీటి వనరులను ఆక్రమించి కడుతున్నట్లు గూగుల్ చిత్రాలు తెలియజేస్తున్నాయి. కానీ వీటికి అన్ని అనుమతులు సైతం ఉండటం ఇక్కడ ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. కొన్ని నీటి వనరులను ఆక్రమించి నిర్మిస్తుంటే, మరికొన్ని ఎఫ్టీఎల్ పరిధిలోనూ ఇంకొన్ని బఫర్జోన్లోనే ఉన్నాయి.

**- పూర్తిగా ఆక్రమణలకు గురైన పుప్పాలగూడ చెరువు**

హైదరాబాద్ నగర పరిధిలోని గండిపేట మండలం పుప్పాలగూడ చెరువు విస్తీర్ణం 19.58 ఎకరాలు. స్థిరాస్తి వ్యాపారంతో ఇది పూర్తిగా ఆక్రమణలకు గురైంది. 2014లో కొద్దిగా, 2023లో పూర్తిగా ఆక్రమణలకు గురైన విషయాన్ని ఇక్కడ గూగుల్ చిత్రాల్లో చూడవచ్చు. ఈ ప్రదేశంలో భారీ నిర్మాణాలకు రెరా, హెచ్ఎండీఏ అనుమతులు ఇచ్చాయి. జలవనరుల శాఖ నిరభ్యంతర పత్రాలు జారీ చేసింది.

# ఓడీ, జీడీలతో హెూంగార్డుల్లో భయాందోళన

(మొదటి తరువాయి)

చెప్తున్నారు. ఇతర విభాగాల్లో ఉద్యోగాలు కోల్పోయినవారు జనరల్ డ్యూటీ చేయడానికి వీల్లేదని అధికారులు ఆదేశాలివ్వడంతో రిటైర్మెంట్ దశలో ఉన్న ఎంతో మంది హెూంగార్డులు ఆందోళన చెందుతున్నారు. ఇతర విభాగాల్లో పనిచేసే హెూంగార్డులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నామని, డ్యూటీలు లేక ఇప్పటికే దాదాపు 600 మంది హెూంగార్డుల కటుంబాలు పస్తులుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 20 ఏండ్లుగా అన్ని డ్యూటీలు చేసిన తమపై ఇప్పుడు ఆంక్షలు విధించడంతో ఏం చేయాలో తోచడం లేదని పేర్కొంటూ.. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

**- సౌకర్యాలు లేకున్నా వెళ్లాల్సిందే**

రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడినప్పుడు సిబ్బంది కొరత కారణంగా 'ఆర్డర్ టు సర్వ్' ద్వారా హెూంగార్డులను కూడా ఇతర జిల్లాలకు పంపారు. ఇప్పుడు అన్ని స్టేషన్లలో కొత్తగా కానిస్టేబుళ్లను నియమించినప్పటికీ అదే విధానంలో తమను దూర ప్రాంతాలకు పంపుతున్నారని, దీంతో నిత్యం ఎంతో దూరం ప్రయాణించాల్సి వస్తున్నదని హెూంగార్డులు వాపోతున్నారు. తమకు టీఏ, డీఏ, హెచ్ఆర్ఏ, హెల్త్‌కార్డులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, లీవ్స్ వంటివి ఏమీ లేకపోయినా.. నిత్యం సొంత డబ్బులు పెట్టుకొని వందల కొద్దీ కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తున్నదని చెప్తున్నారు. కాంగ్రెస్ హయాంలో తమకు తీరని అన్యాయం చేస్తున్నాని మండిపడుతున్నారు. 90 రోజులలో హెూంగార్డుల సమస్యలన్నీ పరిష్కరించడంతోపాటు ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని నాడు పీసీసీ అధ్యక్షుడి హెూదాలో హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డి.. సీఎం అయ్యాక తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెలా 15వ తేదీ తర్వాత వేతనాలు వస్తుండటంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.30 వేల వేతనంలో ప్రయాణాలకే రూ.12 వేలు ఖర్చవుతుంటే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి హెూంగార్డుల సమస్యలను పరిష్కరించాలని "నీలగిరి ఎక్స్ ప్రెస్" దినపత్రిక ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు.

# మహిళలే దేశానికి ఆదర్శం

కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం. ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ పాటిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## భారత్ దాడులతో
# తీవ్రంగానే నష్టపోయాం

ధృవీకరించారు. భారత ఆపరేషన్ ప్రారంభమైన కొన్ని క్షణాల తర్వాత, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ తనను తెల్లవారుజామున 2.30 గంటలకు నిద్రలేపారని షరీఫ్ అన్నారు. జనరల్ మునీర్.. నాకు వ్యక్తిగతంగా ఫోన్ చేసి దాడుల గురించి తెలియజేశారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే క్షణం. ఆ సమయంలో మా వైమానిక దళం స్థానిక సాంకేతిక పరిజ్ఞానం, చైనీస్ యుద్ధ విమానాలను వినియోగించిందని షరీఫ్ చెప్పారు. కాగా, బిజెపి జాతీయ ఐటీ-విభాగం చీఫ్ అమిత్ మాల్వియా.. పాక్ ప్రధాని మాట్లాడిన వీడియో ఎక్స్ లో పోస్ట్ చేస్తూ.. ఇది ఆపరేషన్ సిందూర్.. ధైర్యం, సామర్థ్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. సిందూర్‌తో ఉగ్రవాదుల్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టిగా బుద్ధి చెప్పిన విషయం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' తో పాక్ పై భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. ఆ దేశంలోని ఉగ్ర స్థావరాలు, వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. భారత్ దాడితో తోకముడిచిన దాయాది.. చివరికి కాళ్లబేరానికి వచ్చింది. అయితే, ఇన్నాళ్లూ తమకు జరిగిన నష్టాన్ని కప్పిపుచ్చుకుంటూ వస్తోన్న పాక్.. తాజాగా దాన్ని అంగీకరించింది. తమ కీలక ఎయిర్‌బేస్‌లపై భారత్ వైమానికి దాడులు జరిపిందని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మీడియా సాక్షిగా ఒప్పుకున్నారు. మే 10 తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారతదేశం జరిపిన ఖచ్చితమైన దాడులను ధ్రువీకరించారు.

## ఢిల్లీలో ఈదురుగాలులతో
# భారీ వర్షం



వద్ద నిర్మాణంలో ఉన్న ఇంటి గోడ కూలిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు కూలీలు మృతి చెందగా, ముగ్గురు గాయపడ్డారు. ఈ ప్రదేశం నుంచి అందరినీ ఖాళీ చేయించారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్చారు. ఢిల్లీ పోలీసులు, అగ్నిమాపక దళం బృందాలు సంఘటనా స్థలంలో సహాయ చర్యలలో నిమగ్నమయ్యాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే ఇమ్రాన్ హుస్సేన్ ప్రమాదం గురించి సమాచారాన్ని పంచుకున్నారు. మృతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతుల్లో ఇద్దరు బీహార్, ఒకరు ఉత్తరప్రదేశ్‌కు చెందినవారున్నారు. బీహార్‌లోని ముంగేర్‌కు చెందిన 65 ఏళ్ల ప్రభు, ముంగేర్‌కు చెందిన 40 ఏళ్ల నిరంజన మరణించారు. ఉత్తరప్రదేశ్‌లోని అజంగఢ్‌కు చెందిన రోషన్ (35) కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు.ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే ఇమ్రాన్ హుస్సేన్ మాట్లాడుతూ.. సాయంత్రం 5:30 గంటలకు సమాచారం అందింది. నిర్మాణంలో ఉన్న ఇంటి గోడ కూలిపోయి కొంతమంది చనిపోయారని నాకు చెప్పారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్చారు.

# తెలంగాణ జాగృతి మహిళా సమాఖ్య కన్వీనర్‌గా మరిపెల్లి మాధవిని నియమించిన కవిత

**హైదరాబాద్,మే 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

: తెలంగాణ జాగృతి మహిళా సమాఖ్య రాష్ట్ర కన్వీనర్‌గా మరిపెల్లి మాధవి నియమితులయ్యారు. తెలంగాణ జాగృతి సంస్థాగత నిర్వహణలో భాగంగా పలు విభాగాలకు నూతన బాధ్యులను భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత నియమించారు. వీరి నియామకాలు వెంటనే అమల్లోకి వస్తాయని చెప్పారు. నూతనంగా నియమితులైనవారు సంస్థ బలోపేతానికి, ఆశయాల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు.

## 2025 మే 18, ఆదివారం తెలుగు పంచాంగం



**మాసం - పక్షం**
మాసం: వైశాఖమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
**తిథి**
పంచమి: మే 17, ఉదయం 5:13 నుండి మే 18, ఉదయం 5:58 వరకు
షష్ఠి: మే 18, ఉదయం 5:58 నుండి మే 19, ఉదయం 6:11 వరకు
**నక్షత్రం**
ఉత్తరాషాఢ: మే 17, సాయంత్రం 5:43 నుండి మే 18, సాయంత్రం 6:52 వరకు
శ్రవణం: మే 18, సాయంత్రం 6:52 నుండి మే 19, సాయంత్రం 7:29 వరకు
**సూర్యోదయం - సూర్యాస్తమయం**
సూర్యోదయం: ఉదయం 5:47
సూర్యాస్తమయం: సాయంత్రం 6:38
**చంద్రోదయం - చంద్రాస్తమయం**
చంద్రోదయం: రాత్రి 10:54
చంద్రాస్తమయం: మే 19, ఉదయం 9:13
**శుభ సమయాలు**
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:10 - 4:58
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:46 - 12:38
అమృతకాలం: మధ్యాహ్నం 12:10 - 1:50
**అశుభ సమయాలు**
రాహుకాలం: సాయంత్రం 5:01 - 6:38
యమగండం: మధ్యాహ్నం 12:12 - 1:49
గులిక కాలం: మధ్యాహ్నం 3:25 - 5:01
వర్జ్యం: రాత్రి 10:58 - 12:37

# దళిత హక్కుల కోసం పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీని అడ్డుకోవడం ప్రజాస్వామ్యంపై దాడి

**-కడ్తాల్‌లో నరేంద్ర మోడీ మరియు నితీష్ కుమార్ దిష్టి బొమ్మ దహనం.**
**-రాహుల్ గాంధీకి మద్దతుగా యూత్ కాంగ్రెస్ ఆందోళన**



**కడ్తాల్, మే 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీహార్ రాష్ట్రంలోని దర్భాంగలో అంబేద్కర్ హాస్టల్ లో దళిత విద్యార్థులను కలవడానికి వెళ్లిన ఏఐసీసీ లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని బిజెపి జేడీయు ప్రభుత్వం అడ్డుకోవడానికి నిరసిస్తూ కల్వకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు షాబుద్దీన్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ల దిష్టి బొమ్మ దహనం చేసి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ మరియు నాయకులు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రం దర్భంగాలో అంబేద్కర్ హాస్టల్ సందర్శనకు వెళ్లిన ఏఐసీసీ ప్రముఖ నాయకులు రాహుల్ గాంధీని బీజేపీ జేడీయూ ప్రభుత్వం అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విఘాతమని అన్నారు. రాహుల్ గాంధీ దేశం నలుమూలలా న్యాయం కోసం పోరాటం చేస్తున్నారని, బీజేపీ జేడీయూ ప్రభుత్వం ఆయనను అడ్డుకోవడం అంటే రాజ్యాంగం పట్ల అగౌరవం చూపడమేనని అన్నారు. ఇవి భారతదేశ ప్రజాస్వామ్యానికి నింద కలిగించే చర్యలని అభిప్రాయపడ్డారు. బిజెపి జెడియు ప్రభుత్వం దళితుల హక్కులను, భావ ప్రకటన స్వేచ్ఛను అణిచివేయాలని ప్రయత్నిస్తోందని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్ రాష్ట్రంలో త్వరలోనే ఎన్నికలు జరుగుతుండడంతో ఎక్కడ ఓడిపోతామనే భయంతో, అదేవిధంగా రాహుల్ గాంధీకి దేశంలో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఇలాంటి పిరికిపంద చర్యలు చేపడుతుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం భవిష్యత్తులో ఇలాంటి నియంతృత్వ పోకడలను అవలంబిస్తే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజలకు మద్దతుగా భారీ ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాను కిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఆకాష్ గౌడ్, కర్రోల రమేష్, దర్శన్, విజ్జు, మహేందర్, యశ్వంత్, శివ, శ్రీకాంత్, ప్రవీణ్ గౌడ్, మహేష్, కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో ఏఐవైఎఫ్ ది కీలక పాత్ర

**-ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలలో పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రాహ్మణపెల్లి యుగంధర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోనగిరి మహేందర్**



**కరీంనగర్ టౌన్, మే 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దేశఅభివృద్ధిలో ఏఐవైఎఫ్ ది కీలక పాత్ర అని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రాహ్మణపెల్లి యుగంధర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోనగిరి మహేందర్ లు ఉద్ఘాటించారు. ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి నగరంలో మే 15-18 వరకు జరుగుతున్నదని, మొదటి రోజు జరిగిన ర్యాలీ, బహిరంగ సభలో కరీంనగర్ జిల్లా సమితిగా హాజరు కావడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రాహ్మణపెల్లి యుగంధర్, రాష్ట్ర కౌన్సిల్ కౌన్సిల్ బోనగిరి మహేందర్ మాట్లాడుతూ ఏఐవైఎఫ్ 1959 వ సంవత్సరంలో ఏర్పాటైందని, దేశానికి భవిత, వెన్నెముక, జవసత్వాలిచ్చే యువత కోసం, దేశానికి ఉజ్వల భవిష్యత్ కోసం గత 66 ఏళ్లుగా అవిశ్రాంత పోరాటం చేస్తున్న సంస్థ ఏఐవైఎఫ్ అని వారు అన్నారు. వయోజన ఓటు హక్కును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించాలంటూ ఉద్యమించిన తొలి సంస్థ ఏఐవైఎఫ్ అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధికోసం సమరశీల పోరాటాలు చేసిన సంఘం ఏఐవైఎఫ్ అని కొనియాడారు. 1980 లో ఉద్యోగాలన్నా ఇవ్వండి లేదా జైలుకన్నా పంపండంటూ ఉద్యమించిందని, జాబ్ ఆర్ జైల్ నినాదంతో 1984 లో పార్లమెంట్ ముందు ఏఐవైఎఫ్ నిర్వహించిన భారీ పికెటింగ్ చరిత్ర సృష్టించిందని గుర్తు చేశారు. సేవ్ ఇండియా- ఛేంజ్ ఇండియా నినాదంతో రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటూ కన్యాకుమారి నుంచి భగత్ సింగ్ జన్మస్థలం పంజాబ్లోని హుస్సేనీ వాలా వరకు లాంగ్ మార్చ్ నిర్వహించిందన్నారు. యువతను నిర్వీర్యం చేస్తున్న మద్యం, డ్రగ్స్, ఇతర సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. మద్యం, డ్రగ్ మాఫియాలపై చేసిన పోరాటాలలో ఎంతో మంది కామ్రేడ్స్ అమరులయ్యారన్నారు. సామాజిక చైతన్యం. శాస్త్రీయ దృక్పథం ఈ రెండు ఆలోచనా విధానాలతో ఏఐవైఎఫ్ ముందుకు సాగుతోందన్నారు. ఈ నేపథ్యంలోనే ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు ఆంధ్రప్రదేశ్లోని చారిత్రక, ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ఈ మహాసభలు జరుగుతున్నాయి అన్నారు. ఈ మహాసభలకు దేశ వ్యాప్తంగా వెయ్యిమంది యువజన ప్రతినిధులు హాజరై, కేంద్రంలో బీజేపీ సర్కారు ప్రజా వ్యతిరేక, యువజన వ్యతిరేక విధానాలను చర్చించనున్నారు. బీజేపీ సర్కారు అమలు చేస్తున్న విభజన రాజకీయాలు, నియంతృత్వ విధానాలు, క్రోనీ కాపిటలిస్టు విధానాలు, కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరిచే ప్రైవేటీకరణ విధానాలతో ఈ దేశ సంపదను అతికొద్దిమందికి దోచిపెట్టి దేశ యువతను నిరుద్యోగులను చేసే కుట్రలను ఎదుర్కొనే దిశగా ఈ మహాసభలు జరుగుతున్నాయన్నారు. నిరుద్యోగానికి వ్యతిరేకంగా, అందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా, ఈ దేశ ప్రజలకు మెరుగైన జీవనం కోసం, దేశాన్ని మతోన్మాదుల నుంచి కాపాడడం కోసం ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు ఈ దేశ యువతకు దిశానిర్దేశాన్ని ఇవ్వనున్నాయన్నారు.

# పిడుగుపడి ఇద్దరు బాలురు మృతి



**తూప్రాన్, మే 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తూప్రాన్ మున్సిపాలిటీ పరిధి పడాలపల్లిలో విషాదం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని పడాలపల్లి గ్రామానికి చెందిన ఇద్దరూ యువకులు ప్రాణాలు కోల్పోగా ఒకరు ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శనివారం సాయంత్రం ప్రసాద్ (16), యశ్వంత్ (17), కిరణ్ (14) ముగ్గురు గ్రామ శివారులో లోని కుంట వద్ద క్రికెట్ ఆడుతుండగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం రావడంతో చెట్టు కిందికి వెళ్ళడం జరిగింది. హఠాత్తుగా పిడుగు పడడంతో ప్రసాద్, యశ్వంత్ అక్కడికక్కడే మృతి చెందగా కిరణ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# వృద్ధ ఆశ్రమంలో నిత్యావసర సరుకుల పంపిణీ...

**– ఆర్ట్ అఫ్ గివింగ్ పేరుతో సేవా కార్యక్రమాలు..**







**కల్వకుర్తి, మే 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణంలో"ఆర్ట్ ఆఫ్ గివింగ్" పేరుతో స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వృద్ధ ఆశ్రమంలో దుప్పట్లు, నిత్యావసర సరుకుల పంపిణి కార్యక్రమం చేసారు. "నైబర్ గుడ్" అనే నినాదంతో ప్రొఫెసర్ అచ్యుత్ సమంత గారి పిలుపుమేరకు తెలంగాణ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరడంతో సేవ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి లో వృద్ధ ఆశ్రమంలో నిత్యావసర సరుకుల పంపిణి కార్యక్రమం నిర్వహించము అని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ సమాజంలో నిరుపేదలకు సేవ చేయడం మా బాధ్యత అని ప్రతి ఒక్కరిలో సామాజిక సేవను అలవాటు చేయడానికి ప్రయత్నిస్తాము అని యువత సేవ కార్యక్రమాలు చేయడం ద్వారా సామాజిక అభివృద్ధి జరుగుతుంది అని కోరారు. కార్యక్రమంలో సేవ బృందం సభ్యులు లక్ష్మి నరసింహ, మణిదీప్,ధనుష్,అభిరామ్,వంశీ,సాయి కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర జవానులకు వందనాలు ...

**-19న జరిగే తిరంగా యాత్రను విజయవంతం చేయండి....**
**-బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి...**




**కరీంనగర్, మే 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా వీర జవాన్లకు వందనాలు తెలుపుతూ, భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన అన్ని రక్షణ వ్యవస్థలను అభినందిస్తూ దేశ వ్యాప్తంగా తిరంగా యాత్రలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించిందని, ఈ మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 19వ తేదీ సోమవారం రోజున కరీంనగర్ లోని తెలంగాణచౌక్ చౌరస్తా నుండి టవర్ సర్కిల్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొంటారని , ప్రోగ్రాంను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.మే 19 సాయంత్రం 5 గంటలకు తెలంగాణ చౌక్ నుంచి తిరంగా యాత్ర ప్రారంభమవుతుందనీ, బిజెపి శ్రేణులు అందరూ ఈ ప్రోగ్రాం లో పాల్గొని కార్యక్రమాన్ని సక్సెస్ చేయడానికి తగిన కృషి చేయాలన్నారు.మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారతదేశం విశ్వగురు స్థాయికి ఎదిగిందని, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే ధైర్యం భారతదేశానికి ఉందనే విషయం ప్రపంచానికి మొత్తం అర్థమైందన్నారు.ఆపరేషన్ సిందూర్ పేరిట భారత సైన్యం చేపట్టిన చర్యలకు దేశ ప్రజలు పూర్తిస్థాయి మద్దతు తెలిపారని, . 26 నిమిషాల్లో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన ఘనత భారత సైన్యానికి దక్కుతుందన్నారు.పాకిస్థాన్ తుప్పు పట్టిన చైనా ఆయుధాలు, పనికిరాని టర్కీ డ్రోన్లతోఅల్లకల్లోలం సృష్టించాలనుకుందనీ, అయితే భారత సైన్యం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థలతో అద్భుతమైన విజయం సాధించిందని తెలిపారు.చివరికి పాకిస్థాన్ అమెరికా ద్వారా శరణు వేడేలా భారత ప్రధానమంత్రి తో బ్రతిమిలాడుకునే స్థాయికి దిగజారిందన్నారు.భారత సైనికులు స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసుకున్న క్షిపణి వ్యవస్థ, ఆయుధాలతో పాకిస్థాన్ కు నిద్రలేని కాలరాత్రులుగడిపేలాచేశారని,రానున్న కాలంలో పాకిస్థాన్ ఎటువంటి కవ్వింపు చర్యలకు, దురాగతాలకు పాల్పడినా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత ప్రధాని ధీటుగా బదులిచ్చారన్నారు.ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పోరాడి అమరులైన వీర జవాన్లకు, వీరోచిత పోరాటం చేస్తున్న భారత సైనికులకు వందనాలు తెలియజేస్తున్నామన్నారు. జిల్లా , మండల, అసెంబ్లీ కేంద్రాల్లో తిరంగా యాత్ర కార్యక్రమాలు పార్టీ ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ తిరంగా యాత్రలో పాల్గొని, భారత సైనికులకు వందనాలు తెలియజేయాలని, మోదీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని, ఉగ్రవాద నిర్మూలనకు సంకల్పబద్ధంగా శపథం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# హిందూ సంఘటిత శక్తిని చాటేలా.....
# దేశద్రోహుల వెన్నులో వణుకు పుట్టేలా...






**-"హిందూ ఏక్తా యాత్ర" సంచలనం కాబోతోంది**
**-యావత్ తెలంగాణకు స్ఫూర్తిగా నిలిచేలా కరీంనగర్ లో 'ఏక్తా యాత్ర' సక్సెస్ చేస్తాం**
**-ప్రతి ఒక్క హిందువు ఈ యాత్రలో పాల్గొనాలి**
**-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**
**-కరీంనగర్ లో బీజేపీ శ్రేణులతో 'హిందూ ఏక్తా యాత్ర' సన్నాహక సమావేశం**

**కరీంనగర్ టౌన్, మే 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఈ నెల 22న నిర్వహించబోయే "హిందూ ఏక్తా యాత్ర" తెలంగాణలో ఓ సంచలనం కాబోతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. హిందువుల సంఘటిత శక్తి చాటేలా.....దేశద్రోహుల వెన్నులో వణుకు పుట్టేలా.... సంతుష్టీకరణ పేరుతో ఒక వర్గం ఓట్ల కోసం హిందువుల మధ్య విబేధాలు సృష్టిస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే నాయకుల చెంప చెళ్లుమనేలా "హిందూ ఏక్తా యాత్ర"ను కనీవినీ ఎరగని రీతిలో నిర్వహిస్తామన్నారు. "హిందూ ఏక్తా యాత్ర రాజకీయ కార్యక్రమం కానేకాదు. ఇది ఒక పార్టీకి సంబంధించినది కాదు. హిందూ శక్తిని ప్రదర్శించే యాత్ర మాత్రమే. బొట్టు పెట్టుకునే ప్రతి ఒక్కరిదీ"అని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామం నుండి మండల కేంద్రాలదాకా, మున్సిపాలిటీ నుండి కార్పొరేషన్ దాకా గడప గడప నుండి హిందువులంతా యాత్రకు తరలిరావాలని పిలుపునిచ్చారు. బీజేపీ నాయకులంతా ఇంటింటికీ వెళ్లి ఈనెల 22న కరీంనగర్ లో నిర్వహించబోయే 'హిందూ ఏక్తా యాత్ర'కు తరలిరావాలంటూ ఆహ్వానించాలని కోరారు. కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో ఈరోజు సాయంత్రం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బీజేపీ మండలాల అధ్యక్షులు, ఇంఛార్జీలు, ముఖ్య నాయకులు, మహిళా మోర్చా నాయకులతో 'హిందూ ఏక్తా యాత్ర' సన్నాహక సమావేశం నిర్వహించారు. కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్ సునీల్ రావు, చెన్నమనేని వికాస్ రావు, గుగ్గిళ్ల రమేశ్, ఓదేలు, వాసాల రమేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే.... తెలంగాణ ఉద్యమంతో ప్రత్యేక రాష్ట్రం సిద్దించింది. ఇక మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ తో రాజకీయాలు నడవవు. ఇప్పుడు జాతీయవాదులను, హిందువులందరినీ ఏకం చేయాల్సిన అవసరం వచ్చింది. పెహెల్ గాం ఘటనతో ఏం జరిగిందో అందరం చూసినం. ప్రతి ఒక్క హిందువు ఆ ఘటనను చూసి రగలిపోయారు. ఉగ్రవాదులతోపాటు పాకిస్తాన్ అంతు చూడాలని కోరుకున్నారు. ఆ తరువాత ఏం జరిగిందో మీ అందరికీ తెలుసు. ఇప్పుడు హిందువులందరినీ ఏకం చేయాల్సిన అవసరం ఏర్పడింది. హిందూ ఏక్తా యాత్ర ద్వారా హిందువులందరికీ సంఘటితం చేసే మహత్తర అవకాశం వచ్చింది. ఈనెల 22న కరీంనగర్ లో నిర్వహించబోయే 'హిందూ ఏక్తా యాత్ర' ద్వారా ఈ అవకాశం మనందరికీ వచ్చింది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లండి. హిందూ ఏక్తా యాత్రకు ఆహ్వానించండి. అసలు ఏక్తా యాత్ర ఉద్దేశమేమిటి? హిందువులంతా ఐక్యంగా ఉండకపోతే ఏం జరిగే ప్రమాదముందో తెలియజేయాలి. యువతను, మహిళలను, విద్యార్థులను, కుల సంఘాలను, ప్రజా సంఘాలను, వృత్తి సంఘాలను ఏకం చేయాలి. లక్ష మందికి తగ్గకుండా ర్యాలీలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం. వరంగల్ లో పుజారిని హత్య చేస్తే హిందువులందరినీ ఏకం చేయడం ద్వారా ఆ తరువాత జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో ఏకంగా 14 కార్పొరేటర్ స్థానాలను కైవసం చేసుకున్నాం. కరీంనగర్ లోనూ సత్తా చాటాం. మీ అందరికీ ఈ యాత్ర పేరుతో ప్రతి ఒక్కరినీ కలుసుకునే అవకాశం వచ్చింది. మీ నాయకత్వాన్ని ప్రూవ్ చేసుకునే సమయం వచ్చింది.ఇకపై కరీంనగర్ లో ఏ ఒక్క గల్లీ చూసినా కాషాయ జెండాలే కన్పించాలి. సర్పంచ్, ఎంపీటీసీ, కార్పొరేటర్ గెలవాలంటే కాషాయ జెండా పట్టాల్సిందే. కరీంనగర్ లో ఇప్పటికే కాషాయ వాతావరణం నెలకొంది. మనం చేయాల్సిందల్లా హిందువుల ఐక్యతను చాటి చెప్పడమే. హిందూ ఏక్తా యాత్ర పేరుతో అందివచ్చిన ఈ అవకాశాన్ని మీరంతా ఉపయోగించుకోవాలని, హిందువులందరినీ సంఘటితం చేయాలని కోరుతున్నా.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.
అన్నివేళలా మీతో పాటు ఉంటుంది
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.
మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# భారత్-పాకిస్థాన్ దేశాలు మళ్లీ శాంతి చర్చలు జరుపాలి

**న్యూఢిల్లీ, మే 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత్-పాకిస్థాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలపై ఆ రెండు దేశాలు పరస్పర చర్చలు జరుపాలని ఇప్పటికే అమెరికా , చైనా భారత్‌కు సూచించాయి. తాజాగా రష్యా కూడా ఆ జాబితాలో చేరింది. 'ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలపై భారత్, పాకిస్థాన్ ప్రత్యక్ష శాంతి ఒప్పంద చర్చలు జరపాలని ఆశిస్తున్నాం. ఈ విషయంలో ఇరుదేశాలు పరస్పర విశ్వాసంతో ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాం' అని రష్యన్ ఫెడరేషన్ విదేశాంగ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా పేర్కొన్నారు.ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్-పాకిస్థాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా స్పందిస్తూ.. భారత్, పాక్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని స్వాగతించింది. రెండు దేశాల మధ్య సంఘర్షణ నివారణకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించింది. రెండు దేశాలు శాంతి మార్గాన్ని ఎంచుకోవడాన్ని అభినందిస్తున్నామని వ్యాఖ్యానించింది. భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు చెలరేగినప్పుడు తమ మద్దతు పాక్‌కే అని తెగేసి చెప్పిన చైనా.. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణను మాత్రం సమర్థిస్తున్నట్లు పేర్కొంది. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించింది. ఇదిలావుంటే భారత్‌తో చర్చలకు పాక్ సంసిద్ధత వ్యక్తం చేసింది. అయితే కశ్మీర్ అంశం కూడా చర్చల్లో చేర్చాలనేది తమ షరతు అని పేర్కొంది.

# రైలు నుంచి జారీపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి..

**-కడియాల కుంట తండా సమీపంలో ఘటన..**



**ఫరూఖ్ నగర్, మే 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం పరిధిలో కడియాల కుంట తండా సమీపంలో రైలు నుంచి జారీ పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు.సుమారుగా మూడు రోజులుగా క్రితం మరణించి ఉండవచ్చు అని పోలీసులు భవిస్తున్నారు..తండా సమీపంలో దుర్వాసన రావడంతో చూడగా ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుకుని మృతు దేహాని పోస్ట్ మార్టం నిమిత్తం మహబూబ్ నగర్ ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. మహబూబ్ నగర్ స్టేషన్ మాస్టర్ విష్ణువర్ధన్ పిర్యాదు మేరకు షాద్ నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఢిల్లీ మల్లేశ్వర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాడు. మృతుడు బ్లూ కలర్ జీన్స్, బ్లాక్ కలర్ టీషర్ట్ ధరించాడు.. మృతుడి యొక్క వివరాలు తెలిస్తే షాద్ నగర్ రైల్వే పోలీసులను సంప్రదించండి.. సెల్ : 9848090426..

# వెల్దండలో రోడ్డు ప్రమాదం

**- పాల ట్యాంకర్ ఢీకొని యువకుడు మృతి**

**వెల్దండ, మే17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. హైదరాబాద్-శ్రీశైలం రహదారిపై యెన్నం హాస్పిటల్స్ సమీపంలో శుక్రవారం అర్థరాత్రి పాల ట్యాంకర్, ట్రాక్టర్ ఢీకొనడంతో యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. పెద్ద కొత్తపల్లి మండలానికి చెందిన పరుశరాములు (22) తన ట్రాక్టర్‌పై కల్వకుర్తి నుండి ఆమనగల్ వైపుకు వెళుతుండగా, వెనుక నుండి వేగంగా వస్తున్న పాల ట్యాంకర్ (డ్రైవర్ రషీద్) ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. పరుశరాములు తండ్రి వెంకటయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ ఘటనతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

# నగరంలో పార్కుల సంఖ్య తగ్గుతుంది

**కబ్జాలు అక్రమ వసూళ్లపై సర్దార్ రవీందర్ సింగ్ ఆగ్రహం**

**కరీంనగర్, మే 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నగరంలో పార్కుల కబ్జాలు, గ్రామ పంచాయతీ భూములపై పెరుగుతున్న అక్రమాలపై మాజీ మేయర్, తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశం నిర్వహించి కీలక వ్యాఖ్యలు చేశారు.సంస్థాగత స్థాయిలో అవినీతి బహిర్గతం చేస్తూ, ఒక్కో క్లబ్‌కు మూడు కోట్ల వరకు వసూళ్లు చేయడం సిగ్గుచేటు అంటూ విమర్శలు గుప్పించారు. గతంలో 42 పార్కులు ఉన్న నగరంలో ఇప్పుడు కేవలం 35 పార్కులే మిగిలి ఉన్నాయన్న సర్దార్, పార్కుల స్థలాలను క్లబ్‌లుగా మార్చి భారీ స్థాయిలో దోచుకుంటున్నారని ఆరోపించారు. క్రీడా అభివృద్ధి పేరిట మున్సిపల్ స్థలాల్లో తాళాలు వేసిన తీరుపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్ఆర్ఎస్ పేరిట నగర ప్రజల నుంచి వేల కోట్లు వసూలు చేయడం సిగ్గుచేటు. గతంలో వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇచ్చేయాలి. అవినీతిపరులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ భూముల ఎఫ్ ఎల్ టి లిస్ట్ ఇప్పటికీ సిద్ధం కాకపోవడాన్ని తప్పుపడుతూ, అధికారులు కనీస బాధ్యత తీసుకోవడం లేదని మండిపడ్డారు.ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న



కబ్జాలు, మార్కెట్ స్థలాల ఆక్రమణలు సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా ట్రైవయల్ గా తీసుకుంటున్న తీరు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం అని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే ఉన్న మార్కెట్ ను పట్టించుకోకుండా మరో మార్కెట్ నిర్మించడం వెనుక ఉన్న దోపిడీ వ్యూహాన్ని భయపెడుతున్నాయన్నారు. శవాలపై కూడా రాజకీయాలు చేయడాన్ని ఖండిస్తూ,దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం ఒక్క రూపాయికే అంత్యక్రియల పథకాన్ని మేమే ప్రారంభించాం. దానిపై కూడా రాజకీయాల పరంపర కొనసాగడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించారు. ఉద్యమకారుడిగా ఎన్నో అరెస్టులు ఎదుర్కొన్నా, బెదిరింపులకు భయపడకుండా ప్రజల సమస్యలపై పోరాడుతున్నా. ఇకనైనా జిల్లా కలెక్టర్, కమిషనర్‌లు స్పందించి చర్యలు తీసుకోవాలి. లేదంటే ఊరుకునేది లేదు అని హితవు పలికారు.

# మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి

**- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..**

**కల్వకుర్తి, మే 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని బి(టి)ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వారి స్వగృహం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ..నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి ప్రాంత బిడ్డగా,ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.ఆయన మాట్లాడుతూ ఈనెల 19 న అచ్చంపేట మండలంలోని అమ్రాబాద్ మండలం తో పాటు తన సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో తెలియజేయాలి అని



అన్నారు. ఇదే ప్రాంతానికి చెందిన జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తిని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పి మాట తప్పారని,ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని,జన్మనిచ్చిన కల్వకుర్తి ప్రాంతానికి కొడంగల్ తో పాటు సమానంగా అభివృద్ధి పనులు చేపట్టాలి అన్నారు.కొడంగల్ తో పాటు కల్వకుర్తి ప్రాంతానికి కూడా మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజీ లను మంజూరు చేయాలి అని డిమాండ్ చేశారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తి చేసుకున్న పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు స్వర్గీయ జైపాల్ రెడ్డి పేరును పెట్టాలన్న అన్నారు. జన్మనిచ్చిన ప్రాంతానికి మీరిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని మీ రాకతో ఏదైనా ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి,మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్,మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ గుప్తా, మండల అధ్యక్షుడు విజయ్ గౌడ,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షాహిద్,కల్వకుర్తి సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు జంగయ్య,బన్నీ శ్రీధర్ బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.


**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# హైదరాబాద్ నగరంలో కొత్త తరహా దందా

## – లిఫ్ట్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న మహిళలు



**హైదరాబాద్,మే 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాద్ నగరంలో కొత్త తరహా మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈజీ మనీకి అలవాటు పడి అమాయకులను అడ్డంగా దోచేస్తున్నారు. తాజాగా..కొందరు కిలేడీలు చాలా తెలివిగా మోసాలకు పాల్పుడుతున్నారు. ఒంటరిగా ఉన్నట్లు నటించి ఒంటరిగా వెళ్లే వాహనదారులను లిఫ్ట్ అడుగుతున్నారు. ఆపై క్లైమాక్స్‌లో అసలు సినిమా చూపిస్తున్నారు. లిఫ్ట్ ఇచ్చిన వారి పర్సులు, ఫోన్లను కొట్టేస్తున్నారు. కొందరు కిలేడీలు అయితే.. పట్టుబడితే వేధింపుల కేసులు పెడతామని బెదిరిస్తూ తప్పించుకుంటున్నారు. మరికొందరు చాటింగ్ పేరుతో దగ్గరై, బాధితుల వ్యక్తిగత సమాచారం సంపాదించి చివరకు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారు. వీరి ఆగడాలు పెచ్చుమీరుతున్నాయి. వీరు పోలీసులను కూడా వదలడం లేదు. కొద్ది రోజుల క్రితం సికింద్రాబాద్‌లో కిలేడీ ఓ కానిస్టేబుల్ నుండి ఏకంగా లక్ష రూపాయలు కొట్టేసింది. ఈ ఘటన నగర పోలీసు శాఖలో కలకలం రేపింది. తాజాగా మరొక కిలేడీ ఇంకొక వ్యక్తిని మోసం చేయడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులకు చిక్కింది. విచారణలో ఆమె గతంలోనూ పలు మోసాలకు పాల్పడినట్లు తేలింది. కొన్ని నెలల క్రితం బంజారాహిల్స్ ప్రాంతంలోనూ ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఒంటరిగా కారులో వెళ్తుండగా ఒక మహిళ లిఫ్ట్ అడిగింది. ఆమెను కారులో ఎక్కించుకున్న తర్వాత నిర్మానుష్య ప్రదేశంలో తన సహచరులతో కలిసి అతడిని బెదిరించి డబ్బు, విలువైన వస్తువులు దోచుకున్నారు. జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఒక వ్యాపారి ఆన్‌లైన్‌లో ఒక మహిళతో పరిచయం పెంచుకున్నాడు. కొంతకాలం చాటింగ్ తర్వాత వారిద్దరూ కలుసుకున్నారు. ఆ తర్వాత ఆ మహిళ అతని వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను సంపాదించి వాటిని బయటపెడతానని బెదిరించి డబ్బు వసూలు చేసింది. ఓల్డ్ సిటీ ప్రాంతంలోనూ ఓ యువకుడు ఒక మహిళను ఆన్‌లైన్‌లో కలిశాడు. ఆమె అతడిని ఒక ఇంటికి పిలిచి తన స్నేహితులతో కలిసి అతడిని బంధించి నిలువు దోపిడీ చేశారు. నగరంలో ఈ తరహా కొత్త దందాకు కొందరు కిలేడీలు తెరలేపారని పోలీసులు చెబుతున్నారు. ఇలాంటి మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. అనుమానాస్పద వ్యక్తులు తారసపడితే వెంటనే డయల్ 100కు ఫోన్ చేయాలని సూచిస్తున్నారు.

# వెల్దండలో కరాటే విద్యార్థుల ర్యాలీ

## – భారత సైనికులకు సంఘీభావంగా ర్యాలీ



**వెల్దండ, మే 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో కరాటే మాస్టర్ చందు ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. "భారత సైనికులారా మేమంతా మీ వెంటే ఉంటాం!" అంటూ ప్రతిజ్ఞ చేసి, దేశ భద్రత కోసం తాము సంఘీభావం వ్యక్తం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. భారత్-పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్, సచిన్ యాదవ్ లకు కరాటే విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు. జాతీయ జెండాలతో పార్టీలకు అతీతంగా నిర్వహించిన ఈ ర్యాలీ సైనికులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చింది. ఈ సందర్భంగా సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,కరాటే మాస్టర్ చందు మాట్లాడుతూ, యుద్ధ సమయంలో భారతీయులంతా సైనికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ ఉగ్రవాదానికి సరైన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. లిలియుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల గౌరవం కన్నా, ఉగ్రవాదులకు లాంచన ప్రాయంగా అంత్యక్రియలు నిర్వహించడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఆర్మీ తిరుపతయ్య,గుద్దేటి కిష్టాల్,సడమోని గోపాల్,మట్ట రఘు గౌడ్,దేవేందర్ రెడ్డి,మట్ట భరత్ గౌడ్,కరాటే విద్యార్థులు కిషోర్, వంశీ, ప్రవీణ్, సుధాకర్, పూజ, కీర్తి, స్నేహ, రాఘవేందర్, ప్రఖ్యాంతు, దత్తు, అంజలి, నాగరాజ్, దాసరి అఖిల్, శివ, నాని తదితరులు పాల్గొన్నారు.

# యువ పరిశోధకుడిగా ప్రారంభమైన 'చావా' ప్రస్థానం

## – ఘనంగా డాక్టరేట్ సత్కారం



**అమరావతి,మే 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రతి స్నాతకోత్సవానికి విశిష్ట వ్యక్తులను గౌరవ డాక్టరేట్తో సత్కరించడం జేఎన్టీయూ (ఏ) ఆనవాయితీగా పాటిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో 14వ స్నాతకోత్సవ గౌరవ డాక్టరేట్ను వర్సిటీ చాన్సలర్ జస్టిస్ఎస్. అబ్దుల్ నజీర్ ఆదేశాలమేరకు లారస్ ల్యాబ్స్ ఫౌండర్ అండ్ సీఈఓ డాక్టర్ సత్యనారాయణ చావాకు గవర్నర్ అందజేసారు. ర్యాన్బ్యాక్సీలో యువ పరిశోధకుడిగా డాక్టర్ సత్యనారాయణ చావా విజయ ప్రస్థానం మొదలైంది. మ్యాట్రిక్స్లో చేరిన ఎనిమిదేళ్లకే ఆ కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్గా ఎదిగారు. లారస్ ల్యాబ్ వ్యవస్థాపన (2005) (హైదరాబాద్)తో భారతీయ ఔషధ ఉత్పత్తుల రంగానికి దిశాదర్శకులయ్యారు. ఈ క్రమంలోనే ఆయన్ను 2021లో 'బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా ఎదిగారు. 18 సంవత్సరాల క్రితం ఏర్పాటైన లారస్ ల్యాబ్స్ కంపెనీలో ఇప్పటి వరకూ 150 కొత్త మందులు కనిపెట్టారు. 150 పేటెంట్లు దక్కాయి. రెస్పెక్ట్.. రివార్డు..రీటైయిన్ అనే మూడు ప్రాధాన్యత అంశాలుగా ల్యాబ్స్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

# హలో బిసి - ఛలో కొల్లాపూర్

## -42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన కోసం



**కల్వకుర్తి, మే 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో బీసీ సబ్ ప్లాన్ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన 42% బిసి రిజర్వేషన్ అమలు కావాలని కొల్లాపూర్ పట్టణంలో ఈ నెల 18 న జరిగే ఒకరోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని .. బీసీ లు అంత ఏక కంఠంతో ఉండి మన హక్కులను కాపాడుకోవాలని అని అన్నారు . కల్వకుర్తి బిసి ఉద్యమ నేతలు కల్వకుర్తి జేఏసి చైర్మన్ సదానందం గౌడు, బిసి సబ్ ప్లాన్ అద్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి గోపాల్, బిసి విద్యావంతుల వేధిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రమేష్ బాబు సమక్షంలో బిసి రిజర్వేషన్ల కరపత్రాలు విడుదల చేసారు. బిసి రిజర్వేషన్లు సాధనకై రేపు ప్రతి బిసి బిడ్డ కొల్లాపూర్ బయలుదేరి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ శ్రీనివాస్, రామకృష్ణ,అమీర్ ,బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ చేసిన ఉప్పల వెంకటేష్



**మాడుగుల, మే 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాడుగుల మండలం ఆర్కపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత,బీఆర్ఎస్ పార్టీ నాయకుడు,తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు రాజవర్ధన్ రెడ్డి, వెంకటయ్య, బ్రహ్మం,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, జంగయ్య, గుప్తా, వంశీ తదితరులు పాల్గొన్నారు.


# ఘట్‌కేసర్‌లో బొడ్రాయి ప్రతిష్టాపన.. ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి మల్లారెడ్డి



**ఘట్‌కేసర్, మే 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఘట్‌కేసర్ గ్రామానికి అరిష్టం కలగకుండా ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, అష్టైశ్వర్యాలు కలిగి ఉండేందుకు నాభిశిల బొడ్రాయి ప్రతిష్టాపన ఎంతగానో దోహదపడుతుందని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో జరిగిన బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు పరిపారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా సోదరభావంతో ప్రతి ఒక్కరూ ఈ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని సూచించారు. అంతకుముందు ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్‌లోని బీఆర్ఎస్ నాయకులు కందకట్ల దయాకర్ రెడ్డి, జీవన్ రెడ్డికి చెందిన మహా మోటార్స్ మల్టీ బ్రాండ్ కార్ సర్వీస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూడకుండా స్వయం ఉపాధిని ఎంచుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.

# తలకొండపల్లిలో యువ నాయకుడి చొరవ

## – కాలనీవాసుల సమస్య పరిష్కారం




**తలకొండపల్లి, మే 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తలకొండపల్లి మొదటి వార్డులో అండర్ డ్రైనేజ్ నిల్వ, దోమల బెడద కారణంగా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్య సకాలంలో పరిష్కరించకపోవడంతో యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ చర్యలు చేపట్టారు. గ్రామపంచాయతీ అధికారిని సంప్రదించి, కెమికల్ స్ప్రే తక్షణమే చేపట్టాలని కోరారు. సెక్రటరీ వెంటనే స్పందించి డ్రైనేజ్ ప్రాంతంలో కెమికల్ పిచికారి నిర్వహించారు. కాలనీవాసులు సమస్య పరిష్కారాన్ని హర్షించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. సురేష్ చొరవను స్థానికులు అభినందించారు.

# వరి కొనుగోలు చేశారో

## రైతులకు రశీద్ ఇవ్వాలి





-రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు





**వనపర్తి,మే 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వరి కొనుగోలు కేంద్రంలో తూకం చేసినప్పుడే తాలు, తరుగుతో కలుపుకొని ఎన్ని క్వింటాళ్ల ధాన్యం తూకం చేశారో రైతుకు రశీదు ఇవ్వాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. శనివారం సాయంత్రం వనపర్తి పట్టణంలోని కల్యాణ సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షతన వరి కొనుగోలు, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ గత రబీ సీజన్ లో 90 వేల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం రబీ లో 3.90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అయినట్లు తెలిపారు. అత్యధిక స్థాయిలో ఉత్పత్తి అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు డబ్బులు ఇవ్వడంలో ట్రాన్స్పోర్ట్, మిల్లర్ల సమస్య ఉన్నట్లు స్పష్టమవుతుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన తర్వాత సరైన తేమ, తాలు చూసి ఎన్ని క్వింటాళ్ల ధాన్యం ఉందో కొనుగోలు కేంద్రంలోనే రైతుకు రశీదు ఇవ్వాలని అంతే తప్ప రైతు ఎట్టి పరిస్థితుల్లోనూ మిల్లుకు వెళ్లారని ఆదేశించారు. మిల్లర్ల వారి మిల్లు వద్ద ఆగి ఉన్న లారీలను రావు ఉదయం లోగా దించుకొని లారీలను పంపించాలన్నారు. ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ వద్ద ఒక్కొక్కరి దగ్గర 50 లారీలు ఉండాల్సి ఉండగా సరిపడ లేకపోవడంతో రైతులకు ఇబ్బందులు ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా వడ్లు మిల్లు వద్దకు వెళ్లిన తర్వాత తరుగు తీయడానికి ఒప్పుకుంటేనే దించుకుంటామని రైతులకు ఇబ్బందులు పెట్టడంతో లారీలు సకాలంలో అన్లోడ్ కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన వడ్లకు ట్రక్ షీట్ నమోదు అయిన దానికి పొంతన లేదని స్పష్టం చేశారు. వరి కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యమైన సమీక్ష సమావేశానికి ఐ. కె.పి, నిర్వాహకులు, పి. ఏ.సి.ఎస్ నిర్వాహకులు, ఏ. ఈ ఒ లు, కాంట్రాక్టర్లు అందరూ రాకుండా కొందరే రావడం పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షా కాలం వచ్చేస్తుందని రైతులు కష్టపడి పండించిన ధాన్యం వర్షంలో తడిచి నష్టపోకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు.

సమీక్ష సమావేశంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ గత సంవత్సరం రబీ సీజన్ లో కొన్న ధాన్యం కంటే ఈసారి రెండు మూడింతలు ఎక్కువ ధాన్యం కొన్నప్పటికి ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు రైతులు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే అని అందుకు కారణం ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు నిబంధనల ప్రకారం లారీలు పెట్టకపోవడమే అని అదే విధంగా మిల్లర్లు తరుగు పేరుతో వడ్లు దించుకోకపోవడమే అని మండిపడ్డారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ కొంతమంది మిల్లర్లు కావాలని తరుగు పేరుతో రైతులకు ఇబ్బందులు పెడుతున్నారని ఇది మంచి పద్దతి కాదని సూచించారు. ఏ రైతు కూడా పొట్టు అమ్ముకొని బతకాలని కోరుకోరని అందువల్ల రైతులకు ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. రైతు ఎట్టి పరిస్థితుల్లో మిల్లుకు వెళ్ళవద్దని కొనుగోలు కేంద్రంలోనే రసీదు తీసుకోవాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనేందుకు సిద్ధంగా ఉందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వరి కొనుగోలు సజావుగా జరిగి రైతులకు న్యాయం చేసేందుకు అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కొంతమంది మిల్లర్లు మాత్రమే తరుగు పేరుతో ధాన్యం త్వరగా దించుకోవడం లేదని ఇది మంచి పద్దతి కాదని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో 1.76 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన వడ్లకు రూ. 274 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మరో 80 నుంచి లక్ష టన్నుల వడ్లు మార్కెట్ కు వచ్చే అవకాశం ఉందన్నారు. ట్రాన్స్పోర్ట్ అధికారి సహకారంతో 500 లారీలు ధాన్యం సరఫరాకు పెట్టుకోవడం జరిగిందని, రాబోయే 8 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. ట్రాన్స్పోర్ట్, మిల్లర్ల సమస్య పై అధికారులు దృష్టి సారించే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లపై కూడా సమీక్ష నిర్వహిస్తూ మొదటి విడతలో పైలెట్ ప్రాజెక్టుగా గా 1208 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 116 ఇళ్ళు బేస్మెంట్ వరకు పూర్తి చేయడం వల్ల వాటికి డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. రెండవ విడతలో నియోజకవర్గానికి 3500 ప్రకారం జిల్లాలో 5825 ఇళ్ళు కట్టడానికి లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. రెండవ విడతలో గ్రామస్థాయిలో దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. పరిశీలన పూర్తి అయ్యాక ఇంచార్జి మంత్రి ఆమోదం పొందినవి గ్రామ సభలో ప్రచారం చేసి లబ్ధిదారులను ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అనంతరం రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లతో రాజీవ్ యువ వికాసం పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో డి.సి. సి బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం , మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమోదిని, మాదాపూర్, కొత్తకోట మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్ లు, డీఆర్డిఒ ఉమాదేవి, హౌసింగ్ పి.డి పర్వతాలు, తహసిల్దార్, ఎంపీడీఓ లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, మిల్లర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి పాకిస్థాన్ ప్రమాదకరంగా మారింది

-ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ



**హైదరాబాద్ మే 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పాకిస్థాన్ ఎన్నో ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నదని, ఆ దేశం మానవాళికి ప్రమాదకరంగా మారినట్లు ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఇటీవల జరిగిన పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో.. పాకిస్థాన్ చర్యల గురించి ప్రపంచ దేశాలకు తెలియజేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆల్ పార్టీ బృందాన్ని పంపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ అంశాన్ని పేర్కొన్నారు.పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఎలా అమాయకుల్ని చంపుతున్నారన్న విషయాన్ని ప్రపంచానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. పాక్ ఉగ్రవాదానికి భారత్ బాధిత దేశంగా నిలిచిందని, ఇప్పటి వరకు తమాషా చూశామని, జియా ఉల్ హక్ కాలం నుంచి ప్రజల్ని చంపేశారన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే దౌత్యపరమైన అంశాలను తనకు ఇంకా వెల్లడించలేదన్నారు. ఇస్లామిక్ దేశమని చెప్పుకుంటున్న పాకిస్థాన్ తన చర్యల్ని మానుకోవాలన్నారు. భారత్‌లో సుమారు 20 కోట్ల మంది ముస్లింలు జీవిస్తున్నారని, ఈ విషయాన్ని కూడా ప్రపంచ దేశాలకు తెలియజేయాలన్నారు. ఇండియాను దెబ్బతీసి, మతఘర్షణలు రాజేసి, దేశ ఆర్థిక వృద్ధిని అడ్డుకోవాలని పాకిస్థాన్ భావిస్తున్నట్లు ఓవైసీ తెలిపారు. వాళ్లు తమాషా చేస్తున్నారని, వాళ్లు ఇలాంటి పనులు ఆపబోరని, కానీ పెహల్గామ్ దాడితో భారత్ తన సహనం కోల్పోయిందని ఓవైసీ అన్నారు. ఉగ్రవాదులకు ఆయుధాలు ఇవ్వడం, శిక్షణ ఇవ్వడం, ఫైనాన్సింగ్ ద్వారా పాకిస్థాన్ మానవాళికి ప్రమాదంగా మారినట్లు ఓవైసీ తెలిపారు.

## పాక్‌ను ఉగ్రజాబితాలో చేర్చాలి

ఐక్యరాజ్యసమితిలో తీర్మానానికి పట్టుబట్టాలి
రాజ్యసభ ఎంపి కపిల్ సిబల్ సూచన

**న్యూఢిల్లీ, మే 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**



పాకిస్థాన్‌ను ఉగ్రవాదదేశంగా ప్రకటిస్తూ..చట్టవిరుద్ధ కార్యకలాపాల చట్టంలో సవరణ చేయాలని రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ఉగ్రవాద నిర్మూలన భారత్- పాక్‌కే కాకుండా..ప్రపంచ దేశాల పురోగతికి ఉపయోగపడుతుందని సిబల్ అన్నారు. భారత్‌కు అతిపెద్ద సమస్య ఉగ్రవాదం కాబట్టి దానిని పూర్తిగా పెకలించివేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఐక్యరాజ్యసమితిలో సవరణ తీసుకువచ్చి..పాక్‌ను ఉగ్రవాద దేశంగా జాబితా చేస్తూ షెడ్యూల్‌ను జోడించాలని సూచించారు. కశ్మీర్ ప్రజలు నిశ్చింతగా ఉండాలంటే భారత విదేశాంగ శాఖ ఈ చర్యలు తీసుకోవాల్సి ఉంటు-ందని పేర్కొన్నారు. ప్రపంచ వేదికలపైకి వెళ్లినప్పుడు ఉగ్రవాద సమస్యపై వాటితో చర్చించాలని..ఉగ్రసంస్థలకు ప్రపంచ దేశాల నుంచి నిధులు అందకుండా అడ్డుకోవాలని సూచించారు. పాక్ ఉగ్రకుట్రలను అంతర్జాతీయ సమాజం ముందు ఎండగట్టడానికి భారత్ నుంచి అఖిలపక్ష ప్రతినిధుల బృందాలను ప్రపంచ దేశాలకు పంపాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సిబల్ స్వాగతించారు. ప్రతిపక్షాలతో సమావేశంలో వారు ఇచ్చిన సూచనలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంగీకరించారని అన్నారు. ఈ విధంగా దేశంలోని అన్ని పార్టీలు ఉగ్రవాద నిర్మూలనకు ఏకమైనప్పుడే సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన అనంతరం భారత్-పాక్ కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్నాయి. అయినప్పటికీ పాక్ ఉగ్రవాదులను

## గాజాపై భీకర దాడులు 146 మంది మృతి




**గాజా మే 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గాజాపై ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడిలో 146 మంది పౌరులు మరణించగా, అనేక మంది గాయపడ్డారు. గత 24 గంటల వ్యవధిలో ఇజ్రాయెల్ వైమానిక దళం కురిపించిన బాంబుల వర్షంలో తీవ్ర ప్రాణనష్టం సంభవించినట్టు గాజా ఆరోగ్య శాఖ శనివారం తెలిపింది. గత 24 గంటల్లో జరిగిన దాడుల్లో 459 మంది పౌరులు గాయపడ్డారని పేర్కొన్నది. విస్తృతమైన దాడులు, దళాల సమీకరణ నిర్వహిస్తున్నట్టు ఇజ్రాయెల్ తెలిపింది.

## విమానంలో దొంగతనం..

చైనా జాతీయుడు అరెస్ట్

**న్యూఢిల్లీమే 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**



విమానం గాలిలో ఉండగా దొంగతనం జరిగింది. తమ డెబిట్, క్రెడిట్ కారులు చోరీ అయ్యాయని పలువురు ప్రయాణికులు ఫిర్యాదు చేశారు. చైనా జాతీయుడు కూర్చొన్న సీటు కింద ఒక క్రెడిట్ కార్డును విమాన సిబ్బంది గుర్తించారు. చైనా వ్యక్తులు ప్రయాణికుల బ్యాగులను ఓపెన్ చేయడాన్ని ఒకరు రికార్డ్ చేశారు. మే 14న హాంకాంగ్ నుంచి ఢిల్లీకి ప్రయాణించిన ఎయిర్ ఇండియా విమానంలో ఈ సంఘటన జరిగింది.కాగా, ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో విమానం ల్యాండ్ కాగానే చైనా జాతీయుడైన 30 ఏళ్ల బెన్జె పాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ విమానంలో ప్రయాణించిన మరో ముగ్గురు చైనా జాతీయులను కూడా అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. వారి మొబైల్ ఫోన్లు, పర్సులు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఫోరెన్సిక్ పరీక్ష కోసం వాటిని పంపారు. మరోవైపు దూర ప్రయాణ విమానాల్లో చోరీలకు పాల్పడే గ్లోబల్ సిండికేట్ ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి విమాన చోరీలతో వారికి ప్రమేయం ఉన్నదా అన్నది ఆరా తీస్తున్నారు. అంతర్జాతీయ సమన్వయంతో దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## ఎంపీ వద్దిరాజు ఖమ్మంలో పరామర్శ.



**ఖమ్మం,మే 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శనివారం రాత్రి ఖమ్మం గ్రెయిన్ మార్కెట్ సమీపాన ఉన్న బీఆర్ఎస్ నాయకుడు ఎర్రా అప్పారావు నివాసాన్ని సందర్శించారు. బీఆర్ఎస్ 29వ డివిజన్ అధ్యక్షుడు, వ్యాపారవేత్త ఎర్రా అప్పారావు సతీమణి కృష్ణవేణి ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ లో చికిత్స పొంది ఖమ్మంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి ఎంపీ రవిచంద్ర సన్నిహితులు ఆకుల గాంధీ, ఆకుతోట ఆదినారాయణ, చందు జనార్ధన్, తోట వీరభద్రం, జల్లెల శ్రీనివాసరావు తదితరులతో కలిసి వారి నివాసానికి వెళ్లారు.వారు కృష్ణవేణిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలు అడిగి తెలుసుకుని త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.